
కథ

**గ్లోబల్ హాస్పటల్ - ఆంధ్రప్రభ సచిత్రవారపత్రిక**

కథల పోటీలో సాధారణ ప్రచురణకు ఎంపికైన శృంగార కథ

# ఇదే బాగుంది

## విజయార్కె



**"నిఖితా! బాస్ పిలుస్తున్నారు" ఇంటర్ కమ్‌లో ఆఫ్ బటన్ ప్రెస్ చేసి చెప్పింది రిసెప్షనిస్టు లూసీ. ఒక్కసారికి 'యాహూ' అని అరవాలన్నంత ఆనందం కలిగింది. బాస్ పిలుస్తున్నాడంటే నిఖితలో ఆనందం రెట్టింపవుతుంది.**

వెంటనే హ్యాండ్ బ్యాగ్ తెరిచింది. అందులో మినీ బ్యూటీ కిట్ వుంది. క్షణంలో తన అందానికి మరోసారి తుదిమెరుగులు దిద్దుకుంది. ఓసారి ఎవరూ తనను చూడటంలేదని నిర్ధారించుకొని, బ్యాగ్ అడుగున వున్న ఫ్రెష్ పెర్ఫ్యూమ్‌ని స్ప్రేచేసుకుంది.

"ఏయ్, నిఖితా! ఆఫీసంతా పెర్ఫ్యూమ్ స్మెల్... ఏంటి కథ?" అడిగింది లూసీ.

చిరునవ్వుతో బాస్ ఛాంబర్‌లోకి నడిచింది నిఖిత. "గుడ్ మార్నింగ్, సర్!" ఛాంబర్‌లోకి అడుగుపెడుతూనే విష్ చేసింది.

శ్రీధర్ ఓసారి తలెత్తి నిఖితవంక చూశాడు. ఆమె ఒంట్లోని పెర్ఫ్యూమ్ తాలూకూ పరిమళం ఆ ఏ.సి. ఛాంబర్‌ని ఆక్రమించింది. చాలా ప్రోవకేటింగ్‌గా వుంది. ఒక క్షణం కలవరపడిపోయేడు. తనను తాను సర్దుకున్నాడు.

"నిఖితా! లాస్ట్‌వీక్ మనం ఆర్డర్ చేసిన మెటీరియల్‌ని లాంప్టన్ అండ్ లాంప్టన్ కంపెనీ వాళ్లు ఇంతవరకూ సప్లయ్ చేయలేదు. ఓసారి రిమైండ్ చేయండి. అలానే స్టాక్ మొత్తం క్లియర్ చేయాలి. చెన్నయ్‌లో వున్న మన బ్రాంచిని విజిట్ చేయాలి. అక్కడ బ్రాంచికి సంబంధించిన వివరాలు మొత్తం తెలిసింది అసిస్టెంట్ మేనేజర్ ఒక్కడికే... అతడ్నోసారి నా ఛాంబర్‌కు రమ్మనండి."

నిఖిత బాస్‌వంక చూస్తుండిపోయింది. చూడగానే ఆకట్టుకునే పర్సనాలిటీ. అతని చూపుల్లో మాగ్నెట్ పవర్ వున్నట్టు అనిపిస్తుంది. ఆ హోదా... ఆ పర్సనాలిటీ... మరొకరికి వుంటే తనలాంటి అందమైన పి.ఏని. ఎప్పుడో ట్రాప్‌లో పడేసేవాడు.

"మిస్ నిఖితా! ఏమిటాలోచిస్తున్నారు?" బాస్ అడగడంతో వెంటనే ఉలిక్కిపాటును కప్పిపుచ్చుకుంటూ "ఏం లేదు, సార్.." అంది.

"ఓ.కే. మీరు వెళ్లి అసిస్టెంట్ మేనేజర్‌ని పంపించండి!" చెప్పి, ఫైల్లో తలదూర్చాడు.

"సారీ, సర్... అతను లీవ్‌లో ఉన్నాడు."

అప్పుడు గుర్తొచ్చింది అతనికి-అసిస్టెంట్ మేనేజర్ నాలుగురోజులు పాటు రానని చెప్పిన విషయం.

'ఓ మైగాడ్! ఇప్పుడెలా? మద్రాస్‌కు చెందిన బ్రాంచీ డిటైల్స్ అతనికే తెలుసు.' స్వగతంగా అనుకున్నాడు.

"సర్... ఇఫ్ యూ డోంట్ మైండ్... మద్రాస్‌కు చెందిన బ్రాంచీ డిటైల్స్ నాకు పూర్తిగా తెలుసు. పోనీ నన్ను రమ్మంటారా?

"మీరా... మీరెలా రాగలరు?" విస్మయం, సందిగ్ధం.

"మీకేమైనా ప్రాబ్లెమా, సార్?"

"ప్రాబ్లెమ్ నాక్కాదు, మీకు."

"డోంట్ వర్రీ, సార్! మా ఇంట్లో ఎలాంటి అభ్యంతరమూ వుండదు."

"దట్సాల్ రైట్. మనం రేపు ఈవెనింగ్ ఫ్లయిట్‌లో వెళ్లాలి. ట్రావెల్ ఆఫీసుకు ఫోన్ చేసి టికెట్స్ బుక్ చేయించండి. అన్నట్టు ఈ ఫైల్

ఒక్కసారి స్టడీ చేయండి!" అంటూ ఓ ఫైల్ ఇచ్చాడు. ఆ ఫైల్ అందుకుంటున్నప్పుడు (అ) ప్రయత్నంగా ఆమె పైట జారింది.

***

నిఖితకు చాలా హేపీగా ఉంది తాను బాస్‌తో ఫ్లయిట్‌లో వెళ్తున్నందుకు కాదు, తన కోరిక నెరవేరబోతున్నందుకు. నిఖితకు శ్రీధర్ అంటే ఇష్టం. దానిక్కారణం అతని డీసెన్సీ... అమ్మాయిల పట్ల ప్రవర్తించే తీరు. పైగా ఎవరైనా సరే ఈర్ష్యపడే అందం, అతని హోదా... వీటన్నింటికీ మించి, పెళ్లయితే అతన్తోపాటే ఇరవైనాలుగు గంటలూ భార్యగా, పి.ఏ.గా వుండొచ్చు.

ఆ ఆఫీసులో ఆరుగురు అమ్మాయిలు పనిచేస్తున్నారు. అందులో ముగ్గురమ్మాయిలు పెళ్లికాని అమ్మాయిలే. ఒకమ్మాయి డైవోర్స్ తీసుకుంది. ఈ నలుగురూ శ్రీధర్‌ని ట్రాప్‌చేసి భార్యగా, అతనితో లైఫ్‌లో సెటిలవ్వాలని ప్రయత్నం చేసేవాళ్లే. అందులో నిఖిత కూడా ఉంది.

మిగతా ఇద్దరూ పెళ్లయిన అమ్మాయిలు. సరదాగా జోక్ చేస్తారు- 'బాస్ ఒప్పుకుంటే మేమయా మా మొగుళ్లకు విడాకులు ఇస్తా'మని.




స్టాఫ్ అంతా వెళ్లిపోయారు. నిఖిత ఒక్కతే వుంది. బాస్ ఛాంబర్‌లోకి వెళ్లింది. "సార్! ఫ్లయిట్ టికెట్స్ రేపు మార్నింగ్ పంపిస్తామని ట్రావెల్ వాళ్లు చెప్పారు" చెప్పింది.

"ఐసీ!" అన్నాడు. తలపంకిస్తూ.

"ఫైల్ మొత్తం స్టడీ చేశాను. మద్రాసు బ్రాంచిలో ఎక్కడెక్కడ లొసుగులు వున్నాయో నాకర్థమైంది, సార్!" అంటూ ఫైల్ ఇవ్వడానికి ముందుకు వంగబోయింది. వెంటనే శ్రీధర్ తన కుర్చీలో నుంచి లేచి ఫైల్ అందుకున్నాడు.

నిఖిత వెళ్లబోతుంటే "వన్ మినిట్!" అంటూ డ్రాయర్ సొరుగు లాగి, సేఫ్టీ పిన్ గుత్తి ఇచ్చాడు.

"థ్యాంక్యూ, సర్!" అంది సేఫ్టీ పిన్ గుత్తి అందుకుంటూ.

ఛాంబర్‌నుంచి బయటకు వస్తూ అనుకుంది 'థ్యాంక్యూ సేఫ్టీ పిన్... నిజానికి నిన్ను యింట్లో మరిచిపోలేదు. మరిచిపోయినట్లు నటించాను.'

***

చెన్నయ్...

హోటల్ మెరిడిన్

థర్డ్‌ఫ్లోర్‌లో కార్నర్‌లో వున్న ఎగ్జిక్యూటివ్ సూట్ అది. ఆ పక్కనే అటాచ్డ్ సూట్లో నిఖిత వుంది. రెండు సూట్లకు కలిపి కామన్ ఎంట్రన్స్ వుంది.

"ఎలా వుంది. ఆర్యూ కంఫర్టబుల్? "అడిగాడు శ్రీధర్.

"ఫర్‌ఫెక్టలీ, సర్!" అంది నిఖిత.

ఆరోజు ఉదయంనుంచి సాయంత్రంవరకూ ఇన్‌స్పెక్షన్. రాత్రి ఫ్లయిట్‌కు బ్యాక్ టు హైదరాబాద్. అయితే ఆ బ్రాంచీలో ఎక్కువ లొసుగులు వుండడం, అకౌంట్స్ టాలీ కాకపోవడంలాంటి కారణాలవల్ల చాలా రాత్రయింది. ఆ రోజు ప్రయాణం కాన్సిల్ అయింది. రాత్రి పదకొండున్నర ప్రాంతంలో హోటల్‌కు తిరిగొచ్చారు.

***

శ్రీధర్‌కు చాలా అలసటగా వుంది. ఫ్రెష్‌గా స్నానం చేసి అలా పడుకుండిపోవా లనిపించింది. బాత్రూంలోకి వెళ్లబోతుండగా వచ్చింది నిఖిత.

"సార్... హాట్ వాటర్ రావడంలేదు" చెప్పింది.

"వన్ త్రీ వన్‌కు ఫోన్ చేయండి. సర్వీస్ వాళ్లొస్తారు" చెప్పాడు శ్రీధర్.

ఇబ్బందిగా చూసింది నిఖిత. "ఈ టైంలో... అందులోనూ నైటీలో ఉన్నాను." అంది.

అప్పుడు గమనించాడు నిఖిత నైటీలో వుండడం. అదీ సింగిల్‌పీస్ నైటీలో... ట్రాన్స్‌ఫరెన్సీ నైటీ... ఒక్క క్షణం అటువైపు నుంచి దృష్టి మరల్చుకున్నాడు. వెంటనే ఆమె సూట్‌లోకి నడిచాడు.

విశాలమైన బాత్రూం... ఓవైపు టబ్ వుంది. పైన షవర్, దాని ప్రక్కనే పెద్ద మిర్రర్.

"ఇదుగో, లెఫ్ట్ హాట్ వాటర్... రైట్ ఆర్డినర్ వాటర్, మీడియమ్ కావాలంటే... ఈ హ్యాండిల్ తిప్పాలి." అంటూ ఎక్స్‌ప్లెయిన్ చేశాడు.

## అమృతతో మినీ ఇంటర్వ్యూ

'ఇష్క్ విష్క్' హీరోయిన్ అమృతారావ్. అమాయకంగా కనిపించే అందగత్తె.

**మరిచిపోలేని క్షణాలు?**

నా తొలి చిత్రం 'ఇష్క్ విష్క్' విడుదలైన రోజు థియేటర్లో చూట్టం. ప్రేక్షకుల స్పందన నేను ఎన్నటికీ మరిచిపోను.

**మనసులోని కోరిక?**

ఒంటరిగా వెనిస్ అంతా తిరిగేయాలి.

**ఎవరితో డేటింగ్ చేస్తుంది?**

బ్రాడ్ పిట్. అంగీకరిస్తే జెన్నిఫర్ అనిస్టన్‌తో కూడా.

**దొంగైతే?:**

ప్రేక్షకహృదయాలను తస్కరిస్తా.

**రాత్రి పూట చేసే పని?**

పార్టీలకు వెళ్లను కనుక చక్కని సినిమా చూట్టం ఇష్టం. లేదా కారులో సముద్రతీరం వెంటే లాంగ్ డ్రైవింగ్.

**నచ్చిన పానీయం?**

కొబ్బరి నీళ్లు.

**తరచూ వచ్చే కల?**

నాకు గుర్తుండదు కనుక కలలు రావు. అంటే గాఢనిద్ర పోతా. అర్థమైందా?

**చేయాలని తపించే పాత్ర?**

ఇతరులు చేయాలనుకునే పాత్రను నేన్చెయ్యను. ఇతరులు నా పాత్ర వంటిది చేయాలని అనుకోవాలంతే!

"థాంక్యూ, సార్!" అంది అతనికి తగిలేలా నిలబడుతూ.

"వెల్‌కమ్!" అంటూ బయటకు వచ్చాడు. ఇంకా ఆ సూట్‌లో నుంచి బయటకి రాకముందే బాత్రూంలోనుంచి కేక... కంగారుగా బాత్రూం డోర్ ఓపెన్ చేసి ఒక్క క్షణం షాకయ్యాడు.

నిఖిత... అయిదు అడుగుల ఆరంగుళాల ఎత్తు... ఎత్తుకు తగ్గ వర్చనాలిటీ, పసిమి ఛాయతో మెరిసే దేహం, నునుపైన శరీరం... అదికాదు అతడ్ని అప్రతిభుడ్ని చేసింది. ఆమె నె..కె..డ్..గా ఉంది. షవర్ ధార ఆమె శరీరం మీదుగా జారిపోతుంది.

శ్రీధర్‌ను చూసి ఒక్కసారిగా భయంతో అతడ్ని కరుచుకుపోయింది. "హాట్ వాటర్ ట్యాప్ తిప్పుతుంటే షాక్ కొట్టినట్టయింది." అంది అతడ్ని గట్టిగా కరుచుకుని.

మెయిన్ మీద చెయ్యేస్తే షాక్ కొట్టిన ఫీలింగ్... మిర్రర్‌లో తనూ, నిఖిత... ఏ ఆచ్ఛాదనా లేకుండా తనని గట్టిగా కరచుకున్న నిఖిత.. ఆమె తల భాగం మీదుగా మెడ వెనుక భాగం నుండి, వీపు పైకి జారి అలా... అలా... అలా... నీటి బిందువులు ఆమె శరీరం పైనుంచి జారుతూ నడుం భాగం దగ్గరకి వచ్చి... ఒక్క క్షణం ఊపిరి పీల్చుకొని... అతి ప్రయాసగా క్రిందికి వెళ్లే ప్రయత్నం చేస్తున్నాయి. శ్రీధర్ చేతులు ఆమె వీపు భాగం నుంచి జారుతూ నడుం భాగం వరకు వచ్చి చేరాయి.

ఆ తర్వాత అది బాత్రూం అని... ఆమె పెళ్లికాని అమ్మాయి అని... అతనికి ఇంకేమీ గుర్తుకు రాలేదు.



ఆమె శరీరాన్ని ఆపాదమస్తకం పెదవులతో స్పృశిస్తూ వుండిపోయాడు. ఆమె అతడ్ని లేవనీయలేదు. కొన్ని క్షణాల్లోనే అతని దుస్తులు బాత్‌టబ్‌లో పడిపోయాయి. పైనుండి షవర్ ధార సన్నగా పడుతోంది. ఉద్విగ్నం... ఉద్వేగం... ఉఛ్వాస, నిశ్వాసమై... అనుభవం అనుభూతైంది... సంతృప్తి పరాకాష్ఠకు చేరింది. ఆమె కళ్లు అరమోడ్పులయ్యాయి. అతని శరీరం గాలిలో తేలిపోయింది.

***

ఆ తర్వాత వేదిక మారింది... ఆ హోటల్ గది వాళ్ల మలికలయికకు వేదిక అయింది. ఆ రాత్రంతా వాళ్లు ఆనందంలో తడిసి ముద్దయ్యారు. తెలతెలవారుతుండగా అన్నాడు శ్రీధర్ మరోసారి ఆమెలో ఐక్యమవుతూ... "హైదరాబాద్ వెళ్లగానే మీ పేరెంట్స్‌తో మాట్లాడతాను. ఈ వీక్‌లోనే మన పెళ్లి".

"థాంక్యూ శ్రీ... బట్ వన్ రిక్వెస్ట్" అంది అతని చెవి కొనను కొరుకుతూ.

"ఏమిటది?"

"పెళ్లయ్యాక కూడా... మీ దగ్గర పి.ఏ.గా జాబ్ కంటిన్యూ చేస్తాను."

"ఓ.కె." అన్నాడు. తను క్రిందికి వెళ్లి ఆమెను యాక్టివ్ పార్టనర్‌ని చేస్తూ.

***

'రాగేశ్వరీ దేవి, సైక్రియాట్రిస్ట్' అన్న నేమ్ ప్లేట్ ఆ గది ముందు వుంది. మెల్లగా డోర్ మీద నాక్ చేసింది. "యస్, కమిన్!" అన్న పిలుపు విని లోపలికి వెళ్లింది నిఖిత.

నలభై ఆరేళ్ల రాగేశ్వరి దేవి సిటీలో పేరున్న సైక్రియాట్రిస్ట్. ఓసారి నిఖితవైపు చూసి "చెప్పండి" అంది.

"నాపేరు నిఖిత. మావారు శ్రీధర్. యస్ అండ్ యస్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్. మా పెళ్లయి మూడునెలలైంది. ఆయనకు నా మీద ప్రేమ తగ్గిందేమోననిపిస్తుంది" చెప్పింది నిఖిత.

"ఎందుకలా అనిపిస్తోంది? మీకోసం టైమ్ స్పెండ్ చేయటంలేదా? మరో అమ్మాయితో తిరుగుతున్నాడా? రాత్రుళ్లు ఆలస్యంగా ఇంటికి వస్తున్నాడా? మీ ఆఫీసులో పి.ఏ.తో చనువుగా వుంటున్నాడా?"

"అయ్యయ్యో... అలాంటి కంప్లయింట్స్ ఏమీ లేవు. ఇన్‌ఫాక్ట్ నేనే ఆయన పి.ఏ.ని ఇప్పటికీ. పెళ్లయితే ఆఫీసులో పి.ఏ.గా, ఇంట్లో భార్యగా ఆయన్తో పాటే కలిసి వుండొచ్చని అనుకున్నాను. నన్ను పి.ఏ.గానే చూస్తారే తప్ప రొమాంటిక్‌గా వుండాలన్న ఆలోచన కూడా రావడం లేదు. పోనీ ఇంట్లో అయినా హుషారుగా వుంటారా? అంటే అదీ లేదు." బాధగా చెప్పింది నిఖిత.

రాగేశ్వరి కొద్ది క్షణాలు మౌనంగా వుండిపోయింది. ఆ తర్వాత చెప్పింది- "ఆయనతోపాటు మీరు పెళ్లయ్యాక కూడా ఆఫీసుకు వెళ్తున్నారు. మీలో ఓ పి.ఏ.ని చూస్తున్నారు. ఓ ఉద్యోగినితో ఏ బాసూ (వృత్తి పట్ల సిన్సియారిటీ వున్న బాసు) ఇన్ డీసెంట్‌గా, రొమాంటిక్‌గా బిహేవ్ చేయరు.

"పోనీ ఇంట్లో అయినా నాతో రొమాంటిక్‌గా

వుండొచ్చుగా?" అడిగింది నిఖిత.

ఉదయం నుండీ సాయంత్రం వరకు నిన్నో ఎంప్లాయ్‌గా చూసిన అతనికి ఇంటికొచ్చాక దగ్గరకు తీసుకోవాలన్నా, నువ్వు తన దగ్గర పనిచేసే ఉద్యోగివే అన్న ఫీలింగ్ కలుగుతుంది. అదీగాక ఉదయం నుండి నువ్వు అతడ్ని అంటిపెట్టుకొని వున్నాక, మళ్లా ప్రత్యేకంగా నీతో కలిసి వున్న ఫీలింగ్ ఎలా వస్తుంది. అప్పుడప్పుడు అతను నీ ఆబ్సెన్స్ ఫీలవ్వాలి... కాస్త గ్యాప్ తరువాత నువ్వు కలిస్తే ఆ ఫీలింగ్ వేరు. ఉదయం నుంచీ సాయంత్రం వరకూ నీకు దూరంగా ఉంటే అతనికి నిన్ను చూడాలన్న కోరిక బలంగా వుంటుంది.

నీ కోసం పరుగెత్తుకు వస్తాడు. అతనితో నువ్వు చాలా సమయం మిస్సయ్యావన్న ఫీలింగ్ వుంటుంది. ఆ ఫీలింగ్ అతనికి కలిగించడం లేదు... విరహం తర్వాత సంయోగం అద్భుతంగా వుంటుంది. చెప్పిందా సైకియాట్రిస్ట్ అదే చిర్నవ్వుతో.

నిఖిత సైకియాట్రిస్ట్ కన్సల్టేషన్ ఫీజు ఇచ్చేసి బయటకు వచ్చింది.



***

ఆ రోజు మధ్యాహ్నం ఫాక్స్‌లో రిజిగ్నేషన్ లెటర్ అందుకున్నాడు శ్రీధర్.

"నేను మా వారితో హేపీగా పర్సనల్ లైఫ్ గడపాలని అనుకుంటున్నాను. దయచేసి మా పర్సనల్ లైఫ్ డిస్టబ్ చేస్తోన్న పి.ఏ. పోస్టు నుంచి నాకు విముక్తి కలిగించండి. ప్లీజ్ యాక్సెప్ట్ మై రిజిగ్నేషన్..." చక్కగా ఇంగ్లీషులో టైపు చేసి పంపించిన రిజిగ్నేషన్ లెటర్... పంపించింది నిఖిత.

***

ఆ రోజు రాత్రి శ్రీధర్ ఇంటికి వస్తూనే... బట్టలు కూడా మార్చుకోకుండా నిఖితను చుట్టేశాడు... ఆమె వద్దని వారించలేదు. కార్పెట్ బెడ్‌గా మారింది. ఆమె నైటీ ఓ మూలకు పడింది. అతని దుస్తులు సోఫా వెనక్కి వెళ్లాయి. వాళ్ల వేగానికి కార్పెట్ బిత్తరపోయింది. అతని వీపంతా ఆమె నఖక్షతాలతో ఎర్రబడింది. ఆమె తనువంతా అతని చుంబన, దంత క్షతాలతో గోరింటై పండింది.


"ఇదే బాగుంది" గొణిగింది. మరోసారి... తెల్లవారు జామున ఏ నాలుగోసారో మొగుడ్ని మీదకి లాక్కుంటూ నిఖిత. ■


# కడుపులో బాధా?

జీర్ణకోశం, కాలేయం, ప్యాంక్రియాస్, పిత్తాశయం (గాల్ బ్లాడర్), మూత్రపిండాలకు సంబంధించిన వ్యాధి కావచ్చు!

- తీవ్రమైన కడుపు నొప్పి
- రక్తంతో కూడిన వాంతులు
- నీటి విరోచనాలు
- కడుపు ఉబ్బరం (నీరుచేరడం)
- వాంతులు
- మలంలో రక్తం
- కడుపులో మంట / ఆకలిలేకపోవుట

ఉదరం
కోలోరెక్టల్
మూత్రపిండాలు
కాలేయం
ప్యాంక్రియాస్



ఆకస్మికంగా వచ్చే కడుపునొప్పి, వాంతులు, విరోచనాలతో బాధపడే వారి సంఖ్య రోజు రోజుకూ పెరిగిపోతున్నది. గుండెపోటు, అకస్మాత్తుగా వచ్చే ఇతర జబ్బులకన్నా ఇవి ఎక్కువ అవుతున్నాయి. ఉదరకోశ వ్యాధులు ఏ వేళలోనైనా, ఎవరికైనా అకస్మాత్తుగా వచ్చే ప్రమాదముంది. అప్పుడు మీకు కావాల్సింది సురక్షితమైన, ఖచ్చితమైన తక్షణ చికిత్స. అలాంటి అత్యవసరవేళల్లో గ్లోబల్ హాస్పిటల్స్ మీకు అండగా నిలుస్తుంది. అంతర్జాతీయ ఖ్యాతి పొందిన సీనియర్ డాక్టర్ల సహకారంతో 24 గంటలూ వైద్య సౌకర్యాలు అందిస్తుంది.

EMERGENCY 24 SERVICE

ప్రత్యేకతలు
- 24 గంటలు అందుబాటులో సీనియర్ స్పెషలిస్టు డాక్టర్లు, సర్జన్లు.
- బ్లడ్ బ్యాంకు, అధునాతన ల్యాబ్, ఇమేజింగ్ సౌకర్యాలు.
- ప్రపంచస్థాయి సౌకర్యాలతో ఆపరేషన్ థియేటర్, ఇంటెన్సివ్ కేర్.
- క్రిటికల్ కేర్, గ్యాస్ట్రోఎంట్రాలజీ, సర్జికల్ స్పెషలిస్టుల సమిష్టికృషి.

EXCELLENCE THROUGH TEAM WORK

అందుకే.... ఉదర సంబంధ వ్యాధుల చికిత్సలో గ్లోబల్ హాస్పిటల్స్ ప్రత్యేక స్థానం పొందింది.
సంప్రదించండి ఫోన్ : 23234567, 94404 34567

అవయవాల మార్పిడి శస్త్రచికిత్సలకోసం ప్రత్యేకంగా దేశంలోనే ప్రప్రథమంగా ఏర్పాటైన గ్లోబల్ హాస్పిటల్స్ ఇప్పటికే కాలేయం, మూత్రపిండాల మార్పిడి శస్త్రచికిత్సలు ఎన్నో విజయవంతంగా చేసింది.

గుర్తింపు :
ఇ.ఎస్.ఐ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
ఎ.పి. ట్రాన్స్‌కో, ఎ.పి.జెన్‌కో,
సి.పి.డి.సి.ఎల్ బి.డి.ఎల్, ఎన్.ఎం.డి.సి

GLOBAL HOSPITALS
Medical excellence through Teamwork

సి.జి.హెచ్.ఎస్, ఆరోగ్య భద్రత,
దక్షిణమధ్య రైల్వే,
సింగరేణి కాలరీస్
మరెన్నో ప్రముఖ సంస్థలు

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోఎంట్రాలజీ, లివర్ డిసీజెస్, రీనల్ డిసీజెస్, ల్యాప్రోస్కోపిక్ సర్జరీ, కోలోరెక్టల్ సర్జరీ, ఆంకాలజీ
జాయింట్ రీప్లేస్‌మెంట్ అండ్ ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్
లకడీకాపూల్, హైదరాబాద్ - 500 004 ఫోన్: 040 - 23244444 (10 లైన్లు) వెబ్ సైట్: www.theglobalhospital.com

TIME & SPACE